
**అధ్యక్షులు**
**థామస్ ఎస్. మాన్‌సన్ చేత**



# సమృద్ధియైన జీవితమును జీవించుట

ఒక క్రొత్త సంవత్సరము ఆగమనమందు, విజయము, మంచితనము, దీవెనల సమృద్ధితో నిండిన జీవితము—సమృద్ధియైన జీవితమని నేను పిలిచే దాని కొరకు వ్యక్తిగతమైన, శ్రద్ధగల, ప్రాముఖ్యమైన అన్వేషణకు పూనుకోవాలని ప్రతిచోటా ఉన్న కడవరి దిన పరిశుద్ధులకు నేను సవాలు చేస్తున్నాను. బడిలో మనము ఎ బి సి లను నేర్చుకొన్నట్లుగా, సమృద్ధియైన జీవితమును సంపాదించుటకు మనందరికి సహాయపడుటకు నా స్వంత ఎ బి సిలను ఇస్తాను.

## మంచి వైఖరి కలిగియుండుము

నా ఎ బి సి లలో ఎ వైఖరిని సూచించును. అమెరికా అగ్రగామి మానసికవేత్త మరియు తత్వవేత్త విలియమ్ జేమ్స్ వ్రాసారు, ‘‘మన తరము యొక్క గొప్ప విప్లవమేదనగా మానవులు వారి మనస్సుల యొక్క అంతర్గత వైఖరులను మార్చుకొనుట ద్వారా, వారి జీవితాల బాహ్య రూపమును మార్చుకొనగలరని కనుగొనుట.’’[1]

జీవితములో అధికము మన వైఖరిపై ఆధారపడును. విషయాలను చూచుటకు మరియు ఇతరులకు స్పందించుటకు మనము ఎన్నుకొను విధానము అంతా ప్రత్యేకతను చేస్తుంది. మనకు సాధ్యమైన మేలు చేయుటకు మరియు తరువాత అవి ఏవైనప్పటికిని, మన పరిస్థితులను గూర్చి సంతోషముగా ఉండుటకు ఎన్నుకొనుట, శాంతిని మరియు తృప్తిని తేగలదు.

రచయత, విద్యావేత్త, మరియు క్రైస్తవ గురువు—చార్లెస్ స్విండెల్ అన్నారు: “నాకైతే వైఖరి, గతము కంటె, . . . డబ్బు కంటె, . . . పరిస్థితుల కంటె, వైఫల్యముల కంటె, విజయాల కంటే, ఇతరులు అనుకొనేది లేక చెప్పేది లేక చేసే దానికంటే ఎక్కువ ముఖ్యమైనది. అది ఆకారము, వరము, లేక నైపుణ్యము కంటె ఎక్కువ ముఖ్యమైనది. అది ఒక కంపెనీని, ఒక సంఘమును, ఒక గృహమును చేస్తుంది లేక విచ్ఛిన్నం చేస్తుంది. ఆశ్చర్యకరమైన విషయమేదనగా ప్రతిరోజు ఆ రోజు కొరకు మనము హత్తుకొను వైఖరి గురించి ఒక ఎంపికను కలిగియున్నాము.’’[2]

మనము గాలిని నడిపించలేము, కాని తెరచాపలను సరిచేయగలము. అత్యధిక సంతోషము, శాంతి, మరియు తృప్తి కొరకు, మనము మంచి వైఖరిని ఎన్నుకొందామా.

## మీ యందు నమ్మకముంచుము

బి అనగా విశ్వాసము కొరకు–మీ యందు, మీ చుట్టూ ఉన్నవారియందు, మరియు నిత్య సూత్రములందు.

మీతో, ఇతరులతో, మీ పరలోకతండ్రితో నిజాయితీగా ఉండుము. చాలా ఆలస్యమయ్యే వరకు దేవునికి నిజాయితీగా లేనివారిలో ఒకరు కార్డినల్ వాల్సీ, షేక్స్పియర్ ప్రకారము, అతడు మూడు ముఖ్యమైన అధికారములకు సేవలో చాలా జీవితమును గడిపాడు, ఐశ్వర్యమును మరియు అధికారమును ఆనందించాడు. చివరకు, ఓపికలేని ఒక రాజు చేత అతడు తన అధికారము మరియు ఆదిపత్యము తీసివేయబడ్డాడు. కార్డినల్ వాల్సీ దుఃఖించాడు:

> *నా రాజుకు సేవ చేసిన దానిలో సగము ఉత్సాహముతో నా*
> *దేవునికి నేను సేవ చేసిన యెడల,*

*ఈ వయస్సులో నన్ను ఆయన*
*దిగంబరిగా నా శత్రువులకు నన్ను విడిచియుండడు.*[3]

17వ శతాబ్దములో జీవించిన ఒక ఆంగ్ల సంఘసభ్యుడు, మరియు చరిత్రకారుడైన థామస్ ఫుల్లర్, ఈ సత్యమును వ్రాసాడు: "నమ్మనివాడు తన నమ్మకము ప్రకారము జీవించడు."[4]

మిమ్మల్ని పరిమితం చేసుకోవద్దు మరియు మీరు చేయగల దానిలో మీరు పరిమితమైనవారని ఇతరులు మిమ్మల్ని ఒప్పించనియ్యకుము. మీయందు నమ్మకముంచుము మరియు తరువాత మీ సాధ్యతలను చేరునట్లుగా జీవించుము.

మీరు చేయగలరని నమ్మేదానిని మీరు సాధించగలరు. నమ్ముము, విశ్వసించుము మరియు విశ్వాసము కలిగియుండుము.

### సవాళ్ళను ధైర్యముతో ఎదుర్కొనుము

సాహసముగా మరణించుటకు సమ్మతించుటగా కాక మర్యాదగా జీవించుటకు తీర్మానముగా ధైర్యము భావించబడినప్పుడు అది విలువైనది మరియు అర్ధవంతమైనదగును.

అమెరికా వ్యాసకారుడు మరియు కవి రాల్ఫ్ వాల్డో ఎమర్సన్ అన్నారు: "మీరు ఏదీ చేసినా, మీకు ధైర్యము అవసరము. ఏ గమనమును మీరు నిర్ణయించినా, మీరు తప్పని మీకు చెప్పుటకు ఎల్లప్పుడు ఎవరో ఒకరుంటారు. మీ విమర్శకులు చెప్పినది సరియైనదని నమ్ముటకు మిమ్మల్ని శోధించే కష్టాలు ఎల్లప్పుడు వస్తాయి. ఒక చర్య గమనమును పటము వేయటానికి దాని కొనవరకు అనుసరించుటకు ఒక సైనికునికి అవసరమైన అదే ధైర్యములో కొంత అవసరమగును. శాంతి దాని విజయాలను కలిగియున్నది, కాని వాటిని గెలుచుకోవటానికి ధైర్యవంతులైన పురుషులు మరియు స్త్రీలు అవసరము."[5]

మీరు భయపడి మరియు నిరాశ చెందినప్పటి సమయములుంటాయి. మీరు ఓడిపోయారని మీరు భావించవచ్చు. విజయము పొందే వ్యత్యాసములు క్షీణింపజేసేవిగా కనబడవచ్చు. కొన్నిసార్లు మీరు దావీదు గొల్యాతుతో పోరాడుతున్నట్లు భావించవచ్చు. కాని గుర్తుంచుకోండి—దావీదు గెలిచాడు!

ఒకరు ఆశపడే లక్ష్యము వైపు మొదట త్రోయటానికి ధైర్యము అవసరము, కాని ఒకరు తొట్రిల్లి మరియు సాధించటానికి రెండవ ప్రయత్నము చేయాల్సి వచ్చినప్పుడు కూడ గొప్ప ధైర్యము అవసరము.

ప్రయత్నము చేయుటకు తీర్మానము, యోగ్యతగల లక్ష్యము వైపు పనిచేయుటకు ఏకాగ్రతగల మనస్సు, మరియు అనివార్యముగా వచ్చు సవాళ్ళను ఎదుర్కొనుటకు మాత్రమే కాదు కాని రెండవ ప్రయత్నము చేయుటకు ధైర్యము అవసరము. కొన్నిసార్లు రోజు ముగింపులో, "నేను రేపు ప్రయత్నిస్తాను," అని చెప్పు మెల్లని స్వరమే ధైర్యము.

క్రొత్త సంవత్సరములో మనము ప్రయాణమును ప్రారంభించినప్పుడు, మంచి వైఖరిని, మన లక్ష్యములు మరియు తీర్మానములను మనము సాధించగలమని నమ్మకము, మరియు మన మార్గములో వచ్చే ఏ సవాళ్ళనైనా ఎదుర్కొను ధైర్యమును పెంపొందిస్తూ, ఈ ఎబిసిలను మనము గుర్తుంచుకొందామా. అప్పుడు సమృద్ధియైన జీవితము మనదగును.

#### వివరణలు


1. William James, in Lloyd Albert Johnson, comp., *A Toolbox for Humanity: More Than 9000 Years of Thought* (2003), 127.
2. Charles Swindoll, in Daniel H. Johnston, *Lessons for Living* (2001), 29.
3. William Shakespeare, *King Henry the Eighth,* act 3, scene 2, lines 456–58.
4. Thomas Fuller, in H. L. Mencken, ed., *A New Dictionary of Quotations* (1942), 96.
5. Ralph Waldo Emerson, in Roy B. Zuck, *The Speaker's Quote Book* (2009), 113.


---

#### ఈ సందేశము నుండి బోధన

ఒక మంచి వైఖరి, వారియందు నమ్మకము, లేక ధైర్యము వారికి సహాయపడినప్పటి వ్యక్తిగత అనుభవాలను పంచుకొనమని కుటుంబ సభ్యులను అడుగుటకు ఆలోచించుము. లేక లేఖనములందు ఈ మూడు సూత్రములలో మాదిరులను వెదకమని వారిని ఆహ్వానించుము. లేఖనాలను లేక మీ స్వంత అనుభవాలను ప్రార్ధనాపూర్వకంగా ఆలోచించుట ద్వారా బోధించుటకు మీరు సిద్ధపడవచ్చు.

## యువత

# తుఫాను జయించుటకు ధైర్యము

### మాడిసన్ మోర్లే చేత

నా స్టేకు యువతుల విడిది రెండవ రాత్రి, మాకు పెద్ద తుఫాను మరియు సుడిగాలి వచ్చాయి. మా వార్డు ఇద్దరు నాయకులతో దాదాపు 24 మంది యువతులు విడిదికి హాజరయ్యారు, మరియు భద్రత కొరకు మేమందరము ఒక చిన్న గదిలో ఉండాల్సివచ్చింది. వర్షము తీవ్రముగా కురుస్తుంది మరియు గాలి విపరీతంగా వీస్తున్నది. ముందుగా మా స్టేకు అధ్యక్షుడు భద్రత కొరకు చేసిన ప్రార్ధనను నేను నిరంతరము గుర్తు చేసుకోవాల్సి వచ్చింది. మా వార్డు కూడ మా గదిలో మా స్వంత గుంపు ప్రార్ధన చేసారు, మరియు నేను నా వ్యక్తిగత ప్రార్ధనలు చేసాను.

చాలామంది బాలికలు భయపడ్డారు, మరియు ఎందుకో చూచుట సులువైనది. మా గది బలిష్టముగా లేదు, మరియు మేము నదికి పక్కనే ఉన్నాము. దాదాపు 20 నిముషాలలో తుఫాను తీవ్రమయ్యింది, అందుచేత స్టేకు మొత్తము తమ గదుల నుండి ఎత్తుగా ఉన్న సలహాదారుల గదులకు పరుగెత్తాల్సి వచ్చింది. నా స్టేకు అధ్యక్షుడు మరొక ప్రార్థన చేసారు, మరియు మమ్మల్ని మేము ఓదార్చుకొనుటకు కీర్తనలు, ప్రాథమిక పాటలు, మరియు విడిది పాటలు పాడాము. అవును, మేము భయపడ్డాము, కాని అంతా సవ్యముగా ఉంటుందని మేము భావించాము. అరగంట తరువాత మా వార్డు గదులకు తిరిగి వెళ్ళగలిగాము.

తరువాత మేము ఆ రాత్రి సుడిగాలికి జరిగినదేమిటో కనుగొన్నాము. అది రెండు తుఫానులుగా చీలిపోయింది. వాటిలో ఒకటి మా కుడివైపు మరియు మరొకటి ఎడమవైపు చుట్టూ వెళ్ళాయి. మాకు వచ్చింది దానిలో తీవ్రమైనది కాదు.

ఆ రాత్రి దేవుడు మా ప్రార్థనలు విన్నారని మరియు తుఫాను తీవ్రతనుండి ఆయన మమ్మల్ని కాపాడారని నేనెరుగుదును. దేవునికి అది అవసరము కాకపోతే ఒక సుడిగాలి ఎందుకు చీలిపోయింది? జీవితపు తుఫానులందు, మనమెల్లప్పుడు పరలోక తండ్రికి ప్రార్థన చేయగలము మరియు ఆయన ఆలకించును మరియు మనము క్షేమముగా బయటపడుటకు ధైర్యమును మరియు మనకు అవసరమైన భద్రతను ఇచ్చుచూ మనకు జవాబిచ్చును.

## పిల్లలు

# సైన్యాధికారి మొరోనై

అతడు సవాళ్ళను ఎదుర్కొన్నప్పుడు సైన్యాధికారి మొరోనై ధైర్యము కలిగియుండెను. అతడు సత్యమును, స్వేచ్ఛను, మరియు విశ్వాసమును ప్రేమించాడు. అతడు నీఫైయులు తమ స్వాతంత్ర్యమును కాపాడుకోవటానికి సహాయపడుటకు తన జీవితమును సమర్పించాడు. మీ సవాళ్ళను ధైర్యముతో ఎదుర్కొనుట ద్వారా మీరు సైన్యాధికారి మొరోనై వలె కాగలరు. మీకు మరియు మీ కుటుంబానికి ముఖ్యమైన విషయాలను వ్రాయుట ద్వారా మీ స్వంత స్వేచ్ఛ యొక్క ధ్వజమును కూడ మీరు చేసుకోగలరు.

### ఎక్కడ ఎక్కువ వెదకాలి

**ఆల్మా** 46:11-27: స్వేచ్ఛ యొక్క ధ్వజము
**ఆల్మా** 48:11-13, 16-17: మొరోనై యొక్క లక్షణాలు

© 2012 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11. Translation of *First Presidency Message, January 2012* యొక్క అనువాదము, Telugu. 10361 421

# దర్శించు బోధన ద్వారా కావలికాయుట మరియు పరిచర్య చేయుట

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము.

ప్రథమ అధ్యక్షత్వమందు మొదటి సలహాదారులు అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ "దాతృత్వము (అనగా అర్థము) కనికరముగల భావన కంటె ఎక్కువైనది," అని బోధించారు. "దాతృత్వము ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసము వలన పుట్టినది మరియు ఆయన ప్రాయశ్చిత్తఃము యొక్క ప్రభావము."[1] ఉపశమన సమాజ సహోదరీలకు, దర్శించు బోధన క్రియయందు దాతృత్వము కాగలదు, రక్షకునియందు మన విశ్వాసమును సాధన చేయుటకు ముఖ్యమైన విధానము.

దర్శించు బోధన ద్వారా, మనము ప్రతి సహోదరిని సంప్రదించి, సువార్త సందేశమును పంచుకొని, మరియు ఆమె, ఆమె కుటుంబ అవసరాలను తెలుసుకోవటానికి కోరుట ద్వారా కావలి కాయుచున్నాము. ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షురాలు జూలీ బి. బెక్ ఇలా వివరించారు, "సంఖ్యల కంటె మేలుగా జనులపై మన దృష్టిసారించినప్పుడు, దర్శించు బోధన ప్రభువు యొక్క కార్యమగును. "వాస్తవములో, దర్శించు బోధన ఎన్నడూ పూర్తికాదు. అది ఒక పని కంటె జీవితము యొక్క విధానముగా ఎక్కువగా ఉన్నది. దర్శించు బోధకురాలిగా విశ్వాసముగా సేవ చేయుట మన శిష్యత్వము యొక్క నిదర్శనము."[2]

మనము ఏకరీతిగల మరియు ప్రార్థనాపూర్వకమైన కావలికాసినప్పుడు, ప్రతి సహోదరి మరియు ఆమె కుటుంబాల యొక్క అవసరాలను ఎలా తీర్చాలి మరియు పరిచర్య చేయాలో మనము నేర్చుకుంటాము. పరిచర్య చేయుట అనేక రూపములను తీర్చగలదు—కొన్ని పెద్దవి మరియు కొన్ని చాలా పెద్దవి కాదు. "తరచుగా సేవ యొక్క చిన్న చర్యలన్నిటికి మరొకరిని పైకెత్తి మరియు దీవించుట అవసరము: ఒక వ్యక్తి యొక్క కుటుంబము గురించి ఒక ప్రశ్న, ప్రోత్సాహముగల మాటలు, నిజాయితీగల పొగడ్త, ధన్యవాదములు తెలుపు నోటు, క్లుప్తమైన టెలిఫోను పిలుపు," అని అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ బోధించారు. "మనము శ్రద్ధ కలిగి, ఎరిగిన యెడల, మరియు మనకు వచ్చు ప్రేరేపణలపై పని చేసిన యెడల, మనము అధిక మేలును నెరవేర్చగలము. . . . ఉపశమన సమాజపు దర్శించు బోధకుల యొక్క విస్తారమైన సైన్యము చేత చేయబడిన సేవ యొక్క చర్యలు లెక్కించలేనన్ని ఉన్నాయి."[3]

### *చరిత్ర నుండి*

1843లో, నావూ, ఇలినాయిస్‌లో సంఘ సభ్యులు నాలుగు వార్డులుగా విభజించబడ్డాయి. ఆ సంవత్సరము జూలైలో, ఉపశమన సమాజ నాయకులు ప్రతి వార్డు కొరకు నాలుగు సహోదరీలుగల దర్శించు కమిటీలను నియమించారు. దర్శించు కమిటీల బాధ్యతలు అవసరాలను లెక్కించుట, విరాళములను సేకరించుటను కలిపియున్నది. ఉపశమన సమాజము ఈ విరాళములను నిరుపేదల అవసరాలను తీర్చుటకు ఉపయోగించెను.[4]

ఇప్పుడు దర్శించు బోధకులు ఇక విరాళములను సేకరించరు, వారు ఆత్మీయ మరియు భౌతిక—అవసరాలను లెక్కించుట–మరియు ఆ అవసరాలను తీర్చుటకు పనిచేయుటకు బాధ్యతలను నిలుపుకున్నారు. ఉపశమన సమాజపు రెండవ ప్రధాన అధ్యక్షురాలు ఎలైజా ఆర్. స్నో, వివరించారు: "ఒక బోధకురాలు. . . . అక్కడ ఆమె కలుసుకొను ఆత్మ ఎదో తెలుసుకోవటానికి ఆమె ఒక గృహములో ప్రవేశించినప్పుడు, నిశ్చయముగా ప్రభువు యొక్క ఆత్మను అధికముగా కలిగియున్నది. . . . (ఆత్మను) పొందుటకు దేవుడు మరియు పరిశుద్ధాత్మను వేడుకొనుము ఆవిధంగా మీరు ఆ గృహములో ప్రబలియున్న ఆ ఆత్మను మీరు కలుసుకోగలుగుతారు. . . . మరియు మీరు శాంతి మరియు ఆదరణ యొక్క మాటలను మాట్లాడాలని మీరు భావించవచ్చు, మరియు ఒక సహోదరి చలిగా ఉన్నట్లు మీరు భావించిన యెడల, ఒక చిన్న బిడ్డను మీ గుండెకు తీసుకొన్నట్లుగా ఆమెను మీ గుండెకు తీసుకొనుము మరియు (ఆమెను) వెచ్చగా చేయుము."[5]

**వివరణలు**

1. Henry B. Eyring, "The Enduring Legacy of Relief Society," *Liahona,* Nov. 2009, 121.
2. Julie B. Beck, "Relief Society: A Sacred Work," *Liahona,* Nov. 2009, 114.
3. Thomas S. Monson, "Three Goals to Guide You," *Liahona,* Nov. 2007, 120–21.
4. See *Daughters in My Kingdom: The History and Work of Relief Society* (2011), 105.
5. Eliza R. Snow, in *Daughters in My Kingdom,* 108.

***లేఖనముల నుండి***

యోహాను 13:15; 34–35; 21:15; మోషైయ 2:17; సిద్ధాంతములు మరియు నిబంధనలు 81:5; మోషే 1:39

### *నేనేమి చేయగలను?*

1. నేను వారిని ప్రేమించి మరియు వారి కొరకు శ్రద్ధ తీసుకొను స్నేహితురాలినని నా సహోదరీలు భావించుటకు సహాయపడుటకు నేనేమి చేయుచున్నాను?
2. నేనేవిధంగా ఇతరులకు సరిగా కావలికాసి మరియు శ్రద్ధ తీసుకోగలను?

మరింత సమాచారం కోసం www.reliefsociety.lds.org చూడుము.

© 2012 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11.
Translation of *Visiting Teaching Message, January 2012* యొక్క అనువాదము, Telugu. 10361 421